జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 26 జనవరి 2026 పేజీలు : 14

2 లో..




ప్రజాస్వామ్యంలో ఓటు సామాన్యుడి వజ్రాయుధం

## ఘనంగా ఓటర్ దినోత్సవ కార్యక్రమం



చండూరు జనవరి 25(ప్రజా జ్యోతి)

చండూరు మున్సిపల్ కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తుకు, సమాజ మార్పుకు బలమైన ఆయుధమని అన్నారు.ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఓటు హక్కును వినియోగించుకొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవి కాంత్ శర్మ ,ఎంఈవో సుధాకర్,రెవెన్యూ అధికారులు, జీపీఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో
# కాంగ్రెస్ జెండా ఎగరాలి

- 48 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
- 2,200 కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు
- నల్లగొండను అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే
- పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా
- 10ఏళ్లలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం



నల్గొండ జనవరి 25 (ప్రజా జ్యోతి)

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు అధిక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు, గ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసే పలువురి అభ్యర్థుల పేర్లను మంత్రి ప్రకటించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ లోని 6 వ డివిజన్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి 25, 41, 19 డివిజన్ లో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా...మిగతా 2లో

## ఇందిరా మహిళ శక్తి పథకం కింద
# చీరల పంపిణీ

గుండాల, జనవరి 25 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో ఇందిరా మహిళ శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల వినోద్ కుమార్, ఉప సర్పంచ్ గడ్డం సంపత్ ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి పథకం కింద చీరలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విబికె నూనముంతల పద్మతో పాటు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వైద్య సేవల్లో సంచలనం... యశోదా ఆసుపత్రి

- ప్రాణరక్షణే పరమావధిగా వైద్య సేవలు
- క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలు కాపాడిన మలక్ పేట యశోదా

2




# ఘనంగా రథసప్తమి వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25 (ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవేదాంత భజన మందిరంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక ఆదిత్య హృదయ పారాయణం, స్వామివారికి అష్టోత్తర శతనామార్చన, సూర్య నారాయణ స్వామి వారికి మహా నివేదన, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం సూర్యప్రభ వాహనంపై స్వామివారి శోభాయాత్ర పట్టణంలో కోలాట ప్రదర్శనతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, గడ్డం వెంకన్న, గండూరి రమేష్, దంతాల సందీప్, అంతటి దినేష్, షీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్, కక్కిరేణి విజయ్ కుమార్, సోమా సుమన్, వెంకన్న, ఓరుగంటి, శేఖర్, ధరూరి రాఘవాచార్యులు,జీ. రాఘవాచార్యులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

48 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

2,200 కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు

నల్లగొండను అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే

పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

10ఏళ్లలో బి ఆర్ ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం

ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారు

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణులు జోష్ నింపిన మంత్రి







(మొదటి పేజీ తరువాయి)

ఎగరాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది నేనే తర్వాత చేసేది నేనే నని మంత్రి అన్నారు. తనను ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని మంత్రి తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీలో రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుంది.అన్ని డివిజన్లోని సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఇప్పటికే కోట్లాది రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అన్ని డివిజన్లలో ప్రతిరోజు తాగునీరు వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు.మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.ఇప్పటికే పలుచోట్ల పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఎ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, కర్నాటి కరుణాకర్ రెడ్డి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గోగుల గణేష్, లోకేశ్వరి రెడ్డి, కత్తుల వెంకట్ ,విక్రం రెడ్డి, అన్వర్, ఎండి హఫీజ్, అజ్గర్, మేడోజు శ్రీనివాస్, జగాల్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో సంచలనం... యశోదా ఆసుపత్రి

ప్రాణరక్షణే పరమావధిగా వైద్య సేవలు

క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలు కాపాడిన మలక్ పేట యశోదా

**నల్లగొండ జనవరి 25 (ప్రజా జ్యోతి)**

క్లిష్టమైన విపుల్ శస్త్ర చికిత్స ద్వారా హైదరాబాదులోని మలక్పేట యశోద ఆసుపత్రిలో రోగి ప్రాణాలను కాపాడినట్లు యశోద హాస్పిటల్ వైద్య బృందం తెలియజేసింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ శ్రీపతి మాట్లాడుతూ.. శాస్త్ర చికిత్స కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జిల్లాలోని షాపల్లికి చెందిన ఉపేందర్ అనే వ్యక్తికి ఇమేజింగ్ , ప్యాంక్రియా సిస్ వల్ల తల భాగంలో గడ్డ ఏర్పడి విత్తనాలం ఒత్తిడికి గురై పిత్తరసం ఆగిపోయినట్లు తెలిపారు దీనివల్ల అబ్స్ట్రాక్టివ్ జాండీస్ ఏర్పడి రోగికి టైప్ 2 డయాబెటిస్ హైపర్ టెన్షన్ స్వాత శ్వాస సంబంధించిన సమస్యలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో గ్యాస్ట్రోఎంటరాలజీ , అంకాలజీ, అనస్తీసియా వైద్య బృందం ఒక నిర్ధారణకు వచ్చి ఇందుకుగాను విపుల్ శస్త్ర చికిత్స మార్గమని భావించి రోగి ప్రాణాలను కాపాడేందుకు అణస్తీసియా ఇచ్చి ప్యాంక్రియా టికోడ్యూడే నెక్టమి నిర్వహించి క్లిష్టమైన పరిస్థితిలో శస్త్ర చికిత్స చేసి తల భాగంలో ఉన్న గడ్డతోపాటు పిత్తనాలను తొలగించినట్లు పేర్కొన్నారు. సాధసాధారణంగా ప్యాంక్రియాస్ (అగ్నాశయం) సంబంధిత వ్యాధులు ప్రారంభ దశలో ఎక్కువగా లక్షణాలు చూపించకపోయినా, కీలక అవయవాలను ప్రభావితం చేసినప్పుడు అకస్మాత్తుగా ప్రాణాపాయ స్థితికి దారి తీస్తాయన్నారు. ముఖ్యంగా ప్యాంక్రియాస్ తల భాగంలో ఏర్పడే గడ్డ లేదా కణితి, కాలేయం నుంచి పిత్తరసం ప్రవహించే నాళాన్ని అడ్డుకోవడం వల్ల అబ్ స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, అవయవ వైఫల్యం, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తొందరగా నిర్ధారణ, ఆధునిక ఇమేజింగ్ పరీక్షలు మరియు సమయానికి జరిగే క్లిష్టతరమైన శస్త్రచికిత్సే ప్రాణాలను కాపాడ గలగడమే మార్గమని, ఇలాంటి అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాద స్థితిలో, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్?పేట్ వైద్యులు ఒక మధ్య వయస్కుడైన రోగి ప్రాణాలను విపుల్ ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ అనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా కాపాడినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి మరియు ముందే ఉన్న ఇతర వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ఐసీయూలో ఉంచి సన్నిహిత పర్యవేక్షణ చేస్తున్న సందర్భంలో శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో వెంటిలేటర్ సహాయం, ఆక్సిజన్ థెరపీ, యాంటీబయోటిక్స్, నొప్పి నివారణ, పోషకాహార సహాయం మరియు నిరంతర క్రిటికల్ కేర్ అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, ఎ. వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు సామాన్యుడి వజ్రాయుధం

ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వినియోగించుకోవాలి

– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ,జనవరి 25,( ప్రజాజ్యోతి ):**

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా దానిని వినియోగించు కోవాలని కోరారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్.జాతీయ ఓటర్ల దినోత్సవఓ పురస్కరించుకొని ?మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి విద్యార్థులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సబ్ కలెక్టర్ ప్రారంభించి, పాల్గొన్నారు. కార్యాలయం వద్దకు చేరుకొన్న ర్యాలీలో ప్రజలు,రెవిన్యూ, విద్యా శాఖసిబ్బంది, విద్యార్థులతో తహసీల్దార్ పి.శ్రీనివాస్ ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి దక్కిన ఆయుధం ఓటు అని అన్నారు.ఎన్నికలు ఏవైనా ప్రతి ఒక్కరూ ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని, సుపరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎ ఓ శ్రీనివాస్ శర్మ, మండల విద్యాధ్యాధికారి ఎం.ధర్మనాయక్, సీనియర్ అసిస్టెంట్ ఎండి.అబ్బాస్, జూనియర్ అసిస్టెంట్ ఎండి.జమాల్, హెచ్డబ్ల్యూఓ ఎండి.జానిమియా ఆర్ఐ రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు కృష్ణకాంత్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



# తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)

ప్రమాదవశత్తు తాడిచెట్టు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిలావర్పూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు సీస పాండరీ గౌడ్ (53) రోజు లాగానే ఉదయం తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో కాలుజారి కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రభుత్వం వారిని వెంటనే ఆదుకోవాలని కలుగీత కార్మిక సంఘం నాయకులు కొరుతున్నారు.

# కోదాడ పట్టణ సీఐపై నోరు జార్చిన బొల్లం మల్లయ్య యాదవ్

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఉగ్ర నిరసన

## డీఎస్పీకి వినతిపత్రం

## రంగా థియేటర్ వద్ద మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం





కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణ సీఐ శివశంకర్‌పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసి గిరిజన, ఎస్సీ, ఎస్టీ వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కోదాడ పట్టణంలో ఉగ్ర నిరసన చేపట్టారు. ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన యువత నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని రంగా థియేటర్ సమీపంలో బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీస్ అధికారిపై, పైగా ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి మాటలు మాట్లాడే వ్యక్తులు ప్రజా జీవితంలో ఉండే అర్హత కోల్పోయారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజకీయ హోదా ఉందని చట్టాన్ని తుంగలో తొక్కడం సహించబోమని స్పష్టం చేశారు. బొల్లం మల్లయ్య యాదవ్?పై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు. గిరిజనుల ఆత్మగౌరవంపై దాడి చేసిన ప్రతి ఒక్కరికి చట్టం గట్టి గుణపాఠం చెప్పాల్సిందేనని, పోలీస్ శాఖకు అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎల్?హెచ్?పీఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో కోదాడ పట్టణాన్ని హోరెత్తించారు.

# బొల్లం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

## బొల్లం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## టిడిపి పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణ

కోదాడ టౌన్,జనవరి 25 (ప్రజా జ్యోతి):

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లం మల్లయ్య యాదవ్ తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి విమర్శించారని గతంలో ఏనాడు కూడా ఇటువంటి వ్యాఖ్యలను వినలేదన్నారు. రాజకీయ నాయకుడు అంటే విలువలతో కూడిన మాటలు మాట్లాడాలే కానీ వ్యక్తిగతంగా దూషణలు చేయడం సరికాదన్నారు. బొల్లం చేసిన వ్యాఖ్యలు తనకు ఎంతో బాధ



కలిగించాయన్నారు. తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, వేమూరి సురేష్, మీసాల భగత్, ఏర్పుల పాపారావు, పాషా, బ్రహ్మయ్య, అమర గాని కృష్ణ, గుడేపు చిరంజీవి, లింగయ్య, రాజేష్, సోమయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో ప్రయాణం మృత్యువుకు మార్గం

## కోదాడలో రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

## నియమాలు పాటిద్దాం - ప్రాణాలు కాపాడుకుందాం.. రాచకొండ ప్రభాకర్

కోదాడ టౌన్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):

మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణంలో రద్దీగా ఉండే పలు కూడళ్లలో ఆయన ప్రజలకు మైకు తో అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## కాంగ్రెస్ పార్టీ 30 వ వార్డు ఇంచార్జ్ బల్దూరి సుధాకర్

కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):

ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ 30 వ వార్డు ఇంచార్జ్ బల్దూరి సుధాకర్ డిమాండ్ చేస్తూ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం సేవలందించిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలలో సరికావన్నారు. అభివృద్ధి తమ శ్వాసగా, కోట్ల రూపాయల నిధులతో ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అటువంటి వ్యక్తులపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి మాటలు రాజకీయాలలోకి రావాలనుకుంటున్న యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి అన్నారు. బహిరంగ సభలో మాట్లాడేటప్పుడు నియంత్రణతో మాట్లాడాలని హితవు పలికారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.



# బొల్లం వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి

**క్షమాపణ చెప్పకుంటే నియోజకవర్గంలో తిరగనివ్వం.**

**అభివృద్ధిపై ఎక్కడికైనా చర్చకు సిద్ధం.**

**మాజీ ప్రజా ప్రతినిధిని అడ్డం పెట్టుకొని దళిత బంధు పేరుమీద ఎంత దోచుకున్నావు**

**నువ్వు చేసిన అన్యాయాలు అక్రమాలపై గుడిబండకు రా తేల్చుకుందాం.**

**తప్పుడు కూతలు కూస్తే పోలిమేర దాటిస్తాం ఖబడ్దార్ బొల్లం.**

**కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి.**

**కోదాడ రూరల్. జనవరి 25( ప్రజాజ్యోతి)**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ విజ్ఞతకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామం ఆయన నివాసంలో సర్పంచులు, నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. 60 వేల ఓట్లతో ఓడిపోయిన సిగ్గు రాలేదని తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలో బొల్లంను అడుగడుగునా అడ్డుకుంటామని, ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతాయని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని, గుడిబండలో దళిత బంధు పేరుమీద ఒక మాజీ ప్రజా ప్రతినిధిని ద్వారా ఒక యూనిట్ కి రెండు లక్షల రూపాయలు వసూలు చేయలేదా,నువ్వు చేసిన అన్యాయాలు,అక్రమాలపై చర్చించేందుకు గుడిబండకు రా తేల్చుకుందామని సవాల్ విసిరారు. మరోసారి తమ అభిమాన నాయకులపై తప్పుడు కూతలు కూస్తే పొలిమేర దాటించి కొడతమని హెచ్చరించారు. కోదాడ మాజీ ఎక్స్ వైస్ ఎంపీపీ మందలపు శేషయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నైతిక విలువల తో కూడిన రాజకీయాలు చేయాలి తప్ప వ్యక్తిగత దూషణలకు తావు లేదని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని



కోరారు. గుడిబండ సర్పంచ్ మందులు నాగయ్య మాట్లాడుతూ ఒక గిరిజన వర్గానికి చెందిన కోదాడ టౌన్ సిఐ శివ శంకర్ నాయక్ ను దుర్భాషలు ఆడటం సిగ్గుచేటని, వ్యక్తిగత దూషణలకు పాల్పడిన బొల్లం మల్లయ్య యాదవ్ పై వెంటనే కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని, మీరు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో దళితులపై వ్యక్తిగతంగా ఎన్ని కేసులు పెట్టారో మేము నిరూపించేందుకు సిద్ధమని తెలియజేశారు. ఈ సమావేశంలో సర్పంచుల పోరం అధ్యక్షులు కొత్త గురవయ్య, సీనియర్ నాయకులు భాష బోయిన భాస్కర్, సర్పంచులు పాలిక సురేష్, మందుల నాగయ్య, లిక్కీ గురవమ్మ, బాబ్జి, హాజీ, శరభయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులుగా కడియం రమేష్

**నార్కట్ పల్లి, జనవరి25( ప్రజా జ్యోతి):**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్సీ) రాష్ట్ర అధ్యక్షునిగా మిర్యాలగూడెం కి చెందిన కడియం రమేష్ నియమితులు అయ్యారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి అత్యవసర సమావేశంలో రమేష్ ను నియమిస్తూ నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించినా రాష్ట్ర చైర్మన్ సీ హెచ్. వెంకటేశ్వర్లు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి కి నార్కట్ పల్లి కి చెందిన సామాజిక కార్యకర్త లింగాల వేణుగోపాల్,మరియు లింగాల యాదయ్య,మంద భరత్, లు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# సర్వేల్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**విద్యార్థులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు మందులు పంపిణీ**

**పాల్గొన్న అల్యూమిని అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, జనవరి 25, (ప్రజాజ్యోతి) : విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యవంతంగా ఉండాలని సర్వేలు గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బి నరేందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం



సర్వేలు గ్రామంలోని గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం (అల్యూమిని అసోసియేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, సిబ్బందికి, ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కామినేని దంత వైద్య కళాశాల మొబైల్ వైద్య బృందము సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు చూసుకుంటూ చదువులో రాణించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి పురుషోత్తం రెడ్డి, సలహాదారులు మల్లేశం, రాజశేఖర్ రెడ్డి, చిన్న రాజా, సతీష్, వేణు కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్లు ప్రసాద్, విజయరావు, యాదగిరి, రాము, కామినేని వైద్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఓటర్ దినోత్సవ కార్యక్రమం

**నార్కట్ పల్లి, జనవరి 25 ( ప్రజా జ్యోతి)**

నార్కట్పల్లి మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తుకు, సమాజ మార్పు బలమైన ఆయుధమని అన్నారు. ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఓటు హక్కు వినియోగించుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తరుణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**హాలియా,జనవరి25(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పనిచేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హాలియాలో నియోజకవర్గస్థాయి యువజన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే హాలియా నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. త్వరలో అన్ని మండలాల్లో మండల కమిటీలు గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నుండి సర్పంచులు వార్డు సభ్యులుగా పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్వర్ రెడ్డి,అయితగోని మధు గౌడ్,అలుగుబెల్లి సందీప్ రెడ్డి, వసంత్ కుమార్,బొంగరాల జానయ్య,కొత్త నాగరాజు,వేణు గౌడ్,రేపాకుల జానయ్య,కొత్త నాగరాజు,వేణు గౌడ్,రేపాకుల సాయి,బొమ్ము సాయి,సోషల్ మీడియా ఇంచార్జ్ మద్దాల భాను, పోలే మధు,కట్ట రాకేష్ రెడ్డి, ప్రభాకర్,ఎడవల్లి రంజిత్,అజ్జు, మహేష్ యాదవ్,వేణు కొండ మధు యువజన కాంగ్రెస్ పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారానికి కోడుమూరి ప్రవీణ్ ఎంపిక

కోదాడ టౌన్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,500 మీసేవా కేంద్రాల్లో అత్యుత్తమంగా, అత్యధిక సేవలను అందించిన నిర్వాహకుడిగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన పద్మావతి మీసేవా కేంద్రం నిర్వాహకుడు కోడుమూరి ప్రవీణ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ) అధికారులు శనివారం అధికారికంగా ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్?లోని ఈఎస్?డీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ప్రవీణ్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో ప్రవీణ్ చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ప్రజా సేవనే లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ సేవలను సామాన్యులకు సులభంగా చేరవేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సేవలను అందించిన మీసేవా కేంద్రంగా పద్మావతి మీసేవా కేంద్రం నిలిచిందని పేర్కొన్నారు. ప్రవీణ్?ను ఇతర మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఆదర్శంగా తీసుకోవాలని ఈఎస్?డీ అధికారులు సూచించారు. ప్రవీణ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడంపై మీసేవా ఆపరేటర్ల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు మండవ వీరబాబు, గొట్టిపాటి శ్రీకాంత్, కుక్కడపు గురవయ్య, రాజు, యర్రబాతి ప్రసాద్, బుర్రా శంకర్, గంధం రాము, ఇతర మీసేవా ఆపరేటర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇది కోదాడ ప్రాంతానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కళ్లెం జంగారెడ్డి కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి అందజేత

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోగులోనిభావి గ్రామానికి చెందిన కళ్లెం జంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కళ్లెం జంగారెడ్డి అనారోగ్యంతో



మృతి చెందారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక సహాయంగా శనివారం పార్టీ నాయకులతో లక్ష రూపాయల చెక్కును పంపించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్, నాయకులు చిలువేరి నరసింహ, చెక్క నరసింహ, బిట్టు సత్యం, బైకన్ నరేందర్ యాదవ్, మైలారం రాములు, అందే నరేష్ యాదవ్, బోయిని నరసింహ, మీనుగు గోపాల్ , అంతటి స్వామి, దుర్గం వెంకటేష్, దుర్గం ముత్యాలు, నోముల నాగరాజు, బోయిని శివయ్య పలువురు కాంగ్రెస్ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# బొల్లం దిష్టిబొమ్మ దగ్ధం గుడిబండలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

హద్దు మీరితే సహించం, ఖబర్దార్ బొల్లం.

బొల్లంకు తూమాటి నాగిరెడ్డి హెచ్చరిక

కోదాడ రూరల్. జనవరి 25( ప్రజాజ్యోతి )

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడిబండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు తూమాటి నాగిరెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోదాడ మేళ్లచెరువు రహదారిపై బొల్లం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు సరికాదని, సభ్య సమాజం తలదించుకునేలా బొల్లం మాట్లాడటం విచారకరమన్నారు. తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు.నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకనే బొల్లం ఇటువంటి నీచమైన రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యక్తిత్వాన్ని విమర్శించే స్థాయి బొల్లంకు లేదని ఎద్దేవా చేశారు. మరలా ఇటువంటివి పునరావృతం అయితే ఖబర్దార్ అంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి





శ్రీనివాస్ రెడ్డి,కుక్కడపు నాగరాజు గౌడ్, పులి వెంకటేశ్వర్లు, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, నరోత్తం రెడ్డి, నర్సిరెడ్డి, సిద్దయ్య, రాములు, వీరారెడ్డి, అఖిల్, పవన్, కుమార్ హేమంత్ అసన్ హాలీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి

200 మంది బిఆర్ఎస్ లో చేరిక

మాజీ డిసిజిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దొంగ హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ నుండి 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆలేరు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ఉన్నది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు అభివృద్ధి జరగలేదన్నారు. ఆనాడు మంజూరు చేసిన 20 కోట్లు కూడా నిధులు ఖర్చు పెట్టలేకపోయినారన్నారు. కాంగ్రెస్ యువజన అధ్యక్షులు రాపల్లి







విక్రమ్, బిజెపి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు భోగ శివకుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చింతకింది రేణుక, ఆంజనేయులు, హుస్సేన్ ,కృష్ణవేణి ,జనాభాయ్, నాగరాణి ,రాములు ,రమేష్ హేమలత తో పాటు 200 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి సాదరణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ చైర్మన్ శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్,బాలస్వామి, హరినాథ్, రాములు, ఉప్పలయ్య, హరికృష్ణ ,రమణారెడ్డి ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం పిల్లలుకు చదువు దూరం

తెలుగు టీచర్ ని వెంటనే నియమించాలి

బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

మునుగోడు, జనవరి,26,( ప్రజా జ్యోతి)

మునుగోడు మండలం పలివెల గ్రామంలో తెలుగు టీచర్ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ఆదివారం ప్రకటన పరంగా తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ గత నవంబర్ 2025 నుండి ఇప్పటివరకు తెలుగు టీచర్ లేకపోవడం చాలా బాధాకరమని మూడు నెలల నుండి విద్యార్థులకు తెలుగు టీచర్ లేకపోవడం వలన ఎంతో ఇబ్బందులకు మనోవేదనకు



గురవుతున్నారు అదే విధంగా బోర్డు ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున ఇంతవరకు టీచర్ని నియమించకపోవడం డిఈనిర్లక్ష్యం వలన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడేది పోయి విద్యార్థుల భవిష్యత్తు చెలగాటమాడుతున్న డిఈని వెంటనే నియమించకపోతే త్వరలో ఈ ఆఫీస్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కావున వెంటనే తెలుగు టీచర్ ని నియమించాలని కోరుతున్నాం లేనియెడల త్వరలోఎంఈఓ ఆఫీసు డిఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు

# మాదిగ మఠం పునర్నిర్మాణానికి కృషి

## ఆది రాష్ట్ర జాంబవ ధర్మ సమాజ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ

**ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)**

మాదిగ మఠం పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆది రాష్ట్ర జాంబవ ధర్మ సమాజ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ, రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఏకు తిరుపతి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో మాదిగ మఠం పున్నర్ నిర్మాణం కోసం సభాధ్యక్షుడు మోత్కూరు ఐలయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ మాదిగ మఠం పునర్నిమానం మరియు జాంబవ ప్రతిష్టాపన కార్యక్రమాలు మార్చి 6 ,7, 8 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరవుతున్నారని అన్నారు. ఆది పురుష ధర్మ సమాజం మాదిగ, మాది ఉప కులాల సమగ్ర జ్ఞాన సంపాదనను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ ఆది పురాణాలు సామాజిక చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మాదిగ సమాజం ఆత్మగౌరవం ధైర్యం మానసిక వికాసంతో అభివృద్ధి సాధించే దిశగా ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత ముత్యాలు రావు, కోశాధికారి కప్పర చంద్రశేఖర్ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ

## "ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కే"--ఎమ్మార్వో హరికృష్ణ





**గుండాల, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు హక్కేనని, దేశ భవిష్యత్తును మలిచే శక్తివంతమైన ఆయుధం ఓటేనని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకొని దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బాధ్యతాయుత సమాజ నిర్మాణానికి ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బందిచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, బిఎల్ఓలు, ఇతర అధికారుల పాల్గొన్నారు.

# శాలివాహనులు రాజకీయంగా ఎదగాలి

## శాలివాన సంఘం మండల అధ్యక్షుడు సుధీర్ కుమార్

**ఆలేరు జనవరి 25 ( ప్రజా జ్యోతి)**

శాలివాహనులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపలి గ్రామంలో శాలివానుల సంగం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమార్లు విద్యా వైద్యా రంగాల్లో పోటీపడి ఎదుగుతున్న స్ఫూర్తితో అన్ని రాజకీయ పార్టీలో బలమైన శక్తిగా ఎదగాలన్నారు. కుమ్మరులు ఆత్మగౌరవాన్ని




నిర్మించుకోవాలన్నారు. కుమ్మరి సంఘం ఐక్యంగా ఉంటేనే మన హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, కోశాధికారి కొరుటూరి బిక్షపతి, ఇస్తారి, బాలరాజు, నర్సింలు, ఉపేందర్ ,సత్తయ్య ,సిద్దులు ,శ్రావణ్ ,రాజు, పరమేష్, సతీష్, సాగర్ ,గణేష్, భాస్కర్ ,ఆంజనేయులు, సాయికిరణ్ ,శ్రీనివాస్, బాలస్వామి, రవి ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు.. ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం!

## -నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య

నిడమనూరు,జనవరి25(ప్రజాజ్యోతి):ఓటు హక్కు. ప్రజాస్వామ్యానికి వజ్రాయుధమని నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు.ఆదివారం నిడమనూరులో తహశీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు.ఇది దేశ భవిష్యత్తును మార్చే వజ్రాయుధమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించి, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, మండల స్థాయి అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.



# జాతీయ ఓటర్లదినోత్సవం

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి తహశీల్దార్ నరేష్

**మునుగోడు ,జనవరి 25 ( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నేలపట్ల నరేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తుకు, సమాజ మార్పు బలమైన ఆయుధమని అన్నారు. ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఓటు హక్కు వినియోగించుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం సీనియర్ల ఓటర్లను ఘనంగా సాల్వతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బందిలు మరియు కస్తూర్బా స్కూల్ పిల్లలు మరి టీచర్స్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కుక్కడపు మంగమ్మకు నివాళి

**పెన్‌పహాడ్ మండలం జనవరి 25 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన కుక్కడపు మంగమ్మ అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ వారి నివాసానికి చేరుకొని భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆపద సమయంలో ఉన్న కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మంగమ్మ అకాల మరణం ఎంతో బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పెన్పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు బొల్లె సైదులు, వల్లాల సైదులు, శంకరబోయిన రాజు,అన్నేపర్తి రాజేష్ లింగాల సైదులు బోడపట్ల మధు, , మామిడి ఉదయ్, మామిడి శోభన్, నెలచర్ల మధు ,జాల నాగరాజు ,బుచ్చిబాబు, వరికల్లు సైదులు నాగరాజు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య వ్యాఖ్యలు బాధాకరం.

**మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న.**

**గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి.**

**నడిగూడెం ,జనవరి 24, ప్రజా జ్యోతి:**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలు తనకు తీవ్రంగా బాధ కలిగించాయని నారాయణపురం ( కోడిపుంజుల గూడెం) గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం కోదాడలో మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన సభలో మంత్రి ఉత్తమ్ దంపతులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీనేతగా ప్రభుత్వంపై, ప్రజల సమస్యలపై స్పందిస్తే తమకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. మంత్రి దంపతులకు పిల్లలు లేరని చస్తే తల్లి కొరివి పెట్టే దిక్కు లేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



గతంలో కూడా ఇటువంటి ఎన్నోసార్లు చేశారని తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం బహిరంగ క్షమాపణలు చెప్పి తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి దేశ రక్షణ కోసం యుద్ధ విమానాలు నడిపి ప్రమాదంలో గాయపడి రాష్ట్రపతి భవన్ లో విధులు నిర్వహించి ప్రజాసేవ చేయాలనీ తపనతో గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా ప్రజలకు ఎన్నో వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తుల పట్ల వ్యక్తిగతమైన ఆరోపణలు చేయడం మా పార్టీ నాయకులతోపాటు మీ బిఆర్ఎస్ పార్టీ వాళ్లు కూడా ఇదేమిటని ముక్కున వేలుసుకుంటున్నారని ఆరోపించారు. మరలా ఇటువంటివి పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# వృద్ధురాలి దారుణ హత్య

**- అప్పు అడిగినందుకు ఆయువు తీశారు**

**- హాలియా పట్టణంలో సంచలన సంఘటన**

**హాలియా,జనవరి25(ప్రజా జ్యోతి)**

కూలినాలి చేసుకొని పైసా పైసా కూడబెట్టి అప్పు ఇచ్చిన పాపానికి వృద్ధురాలు దారుణ హత్యకు గురై సంచలన సంఘటన హాలియా పట్టణంలో చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం హాలియా పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన సుంకిరెడ్డి అనసూర్యమ్మ సుమారు(65) వృద్ధురాలు గత కొన్ని సంవత్సరాలుగా హాలియా పట్టణంలో నివసిస్తుంది.కాగా సదరు వృద్ధురాలు వ్యవసాయ కూలీ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ కష్టం చేసుకుని వచ్చిన డబ్బులను పొదుపు చేస్తూ చిన్న మొత్తంలో డబ్బులు కూడబెట్టుకుంది.కాగా హాలియా పట్టణంలో దేవరకొండ రోడ్డు లో గల ఓ చిరు వ్యాపారి అనసూర్యమ్మ వద్ద డబ్బులు అప్పుగా తీసుకున్నట్లుగా సమీప బంధువుల సమాచారం.కాగా అనసూయమ్మ శనివారం ఉదయం కూలి పనులకు వెళ్లేందుకు అన్నం బాక్స్ ను సిద్ధం చేసుకుంటున్న సమయంలో ఫోన్ కు ఓ వ్యక్తి కాల్ చేసి రమ్మని అడగగా పక్కనే ఉన్న వ్యక్తులు విన్నట్లుగా సమాచారం.సదరు ఫోన్ కాల్ తో అనసూర్యమ్మ వెళ్లి నేటికీ తిరిగి రాకపోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇట్టి విషయమై శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేసే క్రమంలో సీసీ ఫుటేజీల ఆధారంగా సూర్యమ్మ చిరు వ్యాపారి దుకాణంలోకి వెళ్లినట్లు నిర్ధారించుకున్నారు.ఈ విషయమై సదరు వ్యక్తులను విచారించగా అనుమానం రావడంతో ఆ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం.కాగా శనివారం ఉదయం అనసూర్యమ్మ అప్పు కోసం వెళ్ళిన సమయంలో అతి అతి కిరాతకంగా చంపినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.పూర్తి సమాచారంతోనే పోలీసులు రంగంలోకి దిగి స్క్వాడ్ పరిశీలన చేసి విచారణ వేగవంతం చేశారు.



# ఉద్యమకారిణి ప్రొఫెసర్ అక్కమ్మ సేవలు చిరస్మరణీయం.. బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బొల్లెపంగు అక్కమ్మ దశదిన ఖర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, సకల జనుల సమ్మెలో తనవంతు పాత్ర పోషించిన ప్రొఫెసర్ అక్కమ్మ మృతి తీరని లోటని అన్నారు. ఎంఆర్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ దశదిన ఖర్మ లో పాల్గొని నివాళులర్పించిన ఆయన, ఆమె ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమె చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల శ్రీను, నహీం, తుమ్మలపల్లి అజంత భాస్కర్, కర్ల సుందర్ బాబు, దర్గయ్య, సంగిశెట్టి గోపాల్, జిల్లా యువసేన అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ, కాజా,ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.





# బొల్లం నోరు అదుపులో పెట్టుకో కాంగ్రెస్ నాయకుల ఘాటు హెచ్చరిక

## బొల్లం వ్యాఖ్యలపై బగ్గు మన్న కాంగ్రెస్ శ్రేణులు

**కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన నోటి దురదను అదుపులో పెట్టుకోవాలని పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఆదివారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉత్తమ్ దంపతులపై బొల్లం చేసిన అవాకులు చవాకులు వింటుంటే ఆయన రాజకీయ స్థాయి ఏంటో అర్థమవుతోందన్నారు. “మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ.. బొల్లం స్థాయి ఎక్కడ?” అని ప్రశ్నించారు. సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడినందుకు బొల్లం తక్షణమే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి నీచమైన రాజకీయాలను కోదాడ ప్రజలు ఏమాత్రం సహించబోరని, అడుగడుగునా అడ్డుకుంటామని ఘాటుగా విమర్శించారు. షాడో ఎమ్మెల్యేఅని వ్యాఖ్యలు చేస్తున్నమల్లయ్య యాదవ్ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు షాడో ఎమ్మెల్యేగా పని చేసింది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు.అనుచిత వ్యాఖ్యలు మానుకోక పోతే ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. నీ హయాంలో ఫ్లెక్సీ కడుతుంటే దళితుడు చనిపోతే ఆ కుటుంబాన్ని నువ్వు ఏమన్నా ఆదుకున్నావా అని ప్రశ్నించారు. దళిత బిడ్డ కార్ల రాజేష్ మృతిచెందగానే పార్టీ నాయకులు అందరం కలిసి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచామన్నారు. సిఐ శివశంకర్ వచ్చిన తర్వాతనే కోదాడ పట్టణంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయని అటువంటి గిరిజన అధికారి పట్ల నువ్వు చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయన్నారు.ఉత్తమ్ దంపతులపై చేసిన విమర్శలను వెనక్కి తీసుకుని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు బొల్లంను అడ్డుకుంటాయని, ఆయన రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు.





# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**నాంపల్లి, జనవరి,25(ప్రజా జ్యోతి):**

శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా నాంపల్లి మండలంలోని బండ తిమ్మాపురం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తుమ్మలపల్లి రూప విష్ణువర్ధన్ రెడ్డి తనయులు రిషివర్ధన్ రెడ్డి, హరీశ్ వర్ధన్ రెడ్డి, సుంకిశాల సర్పంచ్ దుర్గయ్య, బిటి పురం ఉపసర్పంచ్ గుండెబోయిన స్వాతి ప్రవీణ్, పాల్గొని మాట్లాడారు. క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరకంగా, మానసికంగా క్రీడలు ఒత్తిడిని దూరం చేస్తాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ టోర్నమెంట్లో వార్డు సభ్యులు ఎల్లా రాములు ,మారయ్య , శివయ ,జగన్, శేఖర్, గోవర్ధన్, రాము, మరియు టోర్నమెంట్ ఆర్గనై జెషన్స్ గణేష్, యోహాను, అనిల్, అంజి, వినయ్, తరుణ్ వివిధ గ్రామాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# నల్లగొండ కేంద్రంలోని శివాజీ నగర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత



**నల్గొండ టౌన్ జనవరి 25 (ప్రజా జ్యోతి)**

భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ టీటీడీ కళ్యాణ మండపం వద్ద ఉదయం 10 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడనుంది అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**చింతలపాలెం, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం, ప్రజాసమస్యలపై పోరాటమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని నూతన కార్యవర్గం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా చింతారెడ్డి గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ గులాం హుస్సేన్, ఉపాధ్యక్షులుగా వెంకట రమణ, గొల్లపూడి రాకేష్, సహాయ కార్యదర్శిగా అబ్దుల్, కోశాధికారిగా రాజశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా కార్యవర్గ సభ్యులుగా సంజీవరెడ్డి, ఉదయ్ కుమార్, వీరబాబు, నరేందర్ రెడ్డి, మోతి రామ్, నరేష్, హనుమా రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చింతారెడ్డి గోపిరెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడమే ప్రెస్ క్లబ్ ప్రధాన లక్ష్యమన్నారు. సభ్యుల సహకారంతో ప్రెస్ క్లబ్?ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

# అంబేద్కర్ నూతన కమిటీకి సన్మానం

**ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం కమిటీని గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ సన్మానించారు. నూతన అధ్యక్షుడు భూపెల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కల్లెపు శేఖర్, ఉపాధ్యక్షులు కల్లెపు పవన్ కళ్యాణ్, భూపెల్లి శ్రవణ్, కందుల నవీన్ కుమార్, సహాయ కార్యదర్శులు నల్ల ప్రవీణ్, కల్లెపు కరుణాకర్, సాంస్కృతిక కార్యదర్శి బైరపాక కిరణ్, కార్యవర్గ సభ్యులు పులిగిల్ల ప్రణీత్, భూపెల్లి కిరణ్, భూపెల్లి మహేందర్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మాజీ అధ్యక్షులు కల్లెపు పెద్దరమేష్, ఎలగందుల వెంకటేశ్వర్లు, భూపెల్లి కేశవులు, భూపెల్లి రాజు, భూపెల్లి సామెలు, బట్టీకాడి శ్రీను, కల్లెపు మహేందర్, బైరపాక కృష్ణ, కల్లెపు శ్రవణ్ పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర పోస్టర్ ఆవిష్కరణ

**పెన్ పహాడ్ జనవరి 25**

మండల పరిధిలోని చిదెళ్ల గ్రామంలో 1-2-2026 నుండి 7-2-2026 వరకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాల జరగనున్న సందర్భంగా ఆదివారం లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ ఆవరణలో సర్పంచ్ వరికళ్ళు పద్మ శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్య గౌడ్ జాతర ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను గ్రామ ప్రజలందరూ గ్రామ పెద్దలు అందరూ కలిసి జాతరను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చెట్ల ముకుందాపురం సర్పంచ్ పొనుగోటి నరేందర్ రెడ్డి ,గుర్రం అమృతా రెడ్డి, కీర్తి వెంకట్రావు, వరికళ్ళు ప్రవీణ్,గొట్టిపర్తి గోపయ్య, జాల సైదులు, మునగలేటి వెంకటేష్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, రాయిశెట్టి మురళి,పొదిలచిన్న వీరయ్య, కొండమీది గోపయ్య, నరేందర్, మిరియాల కృష్ణయ్య, నాగిరెడ్డి, రమణారెడ్డి, సంకరమద్ది నర్సిరెడ్డి ఉపేందర్, గొట్టిపర్తి మధు, రాంబాబు పాల్గొన్నారు.




# మోత్కూరులో ఆటో ఎలక్ట్రికల్ షాపులో అగ్నిప్రమాదం ఆస్తి నష్టం

**మోత్కూరు జనవరి 25 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని భువనగిరి రోడ్డుపై ఉన్న శ్రీ మణికంఠ ఆటో ఎలక్ట్రికల్ వర్క్ షాప్?లో ఆదివారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. షాపులో ఉన్న బ్యాటరీలలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. బ్యాటరీలు, ఎలక్ట్రికల్ పరికరాలు అధికంగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి, షాపులోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. అగ్నిప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఫైర్ డిపార్ట్?మెంట్?కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో ఫైర్ సిబ్బంది చేరుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు.



# 2026 తొలి 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ 130వ ప్రసంగం

మోత్కూర్ జనవరి 25 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామంలో 2026 సంవత్సరానికి తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ 130వ ప్రసంగాన్ని ప్రజలతో నేరుగా పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని అనాజిపురం గ్రామం 29వ బూత్ అధ్యక్షులు కమ్మగాని సైదులు గృహంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'మన్ కీ బాత్' దేశ ప్రజలతో నేరుగా సంభాషించే అర్థవంతమైన వేదికగా మారిందన్నారు. దేశ అభివృద్ధికి అవసరమైన ఆలోచనలు, సమాజానికి మేలు చేసే అంశాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు తీసుకువస్తున్నామని తెలిపారు. మోదీ మాటలు ప్రతి ఒక్కరిలో సేవాభావాన్ని పెంపొందిస్తూ, ప్రజల కోసం మరింత బాధ్యతతో పనిచేయాలనే ప్రేరణనిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని 'మన్ కీ బాత్'లో ప్రధాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని



వీక్షించిన వారిలో 'మన్ కీ బాత్' మండల ఇంచార్జ్ గిరగాని యాదగిరి గౌడ్, మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, నోముల శశికళ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు లేల్లల బాల నర్సయ్య, గుంటి సతీష్, బత్తిని సతీష్, ముక్కముల గణేష్, కందికట్ల అజయ్, తొంట ప్రశాంత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే పెరిక కులస్తుల అభివృద్ధి

## రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



కోదాడ టౌన్,జనవరి 25 (ప్రజా జ్యోతి):

పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడలోని పెరిక హాస్టల్?లో జిల్లా అధ్యక్షులు సముద్రాల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, సూర్యాపేట జిల్లా పెరిక సంఘం పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని 90 గ్రామాల నుంచి 360 మందితో కూడిన భారీ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో పెరిక ఆత్మగౌరవ భవన నిర్మాణం మన ప్రధాన లక్ష్యమని, దీనికోసం ప్రతి కులస్తుడు కృషి చేయాలని కోరారు. కులంలో పేద, ధనిక భేదాలు ఉండకూడదని, సామాన్యులకు కూడా సముచిత స్థానం కల్పించడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. నూతన కమిటీ సభ్యులు కుల బాంధవులకు అండగా ఉంటూ ఐక్యతను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఖైరతాబాద్ పెరిక హాస్టల్ మాజీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున,కిత భద్రయ్య ,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్, యూత్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగం కిరణ్ కుమార్, పిన్నిని సందీప్, సూర్యాపేట పట్టణ పెరిక సంఘం అధ్యక్షుడు పత్తిపాక వేణుధర్ లతో పాటు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెరిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కుల ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినూత్న హాస్పిటల్ లో గుండె సంబంధిత వైద్య సేవలు ప్రారంభం



## గుండె సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25(ప్రజాజ్యోతి):గుండె సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని వినూత్న న్యూరో,గ్యాస్ట్రో అండ్ లివర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గుండె సంబంధిత వైద్య సేవలను వారు ప్రారంభించి మాట్లాడారు.నేటి బిజీ జీవితంలో చాలా మంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదని అన్నారు.ఫలితంగా తక్కువ వయసులో గుండె జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు.గుండెపోటు సంబంధిత లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.మహా నగరాలకు వెళ్లకుండా వినూత్న హాస్పిటల్ లో గుండెకు సంబంధించిన సమస్యలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. సూర్యాపేట మెడికల్ హబ్ గా మారుతుందన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి ఆదరణ పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ సూర్యాపేట ప్రెసిడెంట్ ఆనంద్ దాండే, డాక్టర్ ఉదయ్,డాక్టర్ మీలా సందీప్, డాక్టర్ సింహాచల వరప్రసాద్, మల్లారెడ్డి, కమలాకర్, రాజు,మధుకర్, నగేష్, నవీన్, సిబ్బంది రాజేష్, పరమేష్, వెంకటేష్, రాకేష్, పవన్, మణికంఠ, సాయి, భాను ప్రసాద్, భవ్య, పింకీ, అఖిల, జ్యోతి,పూజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం

నాంపల్లి, జనవరి,25(ప్రజా జ్యోతి):

ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినీలు భారీ ర్యాలీ నిర్వహించినారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మానవహారంలో నాంపల్లి మండలం తహసీల్దార్ గూగులోత్ దేవ సింగ్ విద్యార్థినీలు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా తమ ఓటు హక్కు వియోగించుకోవాలని అన్నారు.ఓటు మన హక్కు అని ,ప్రజాస్వామ్యం వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ అరుణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25 (ప్రజాజ్యోతి):మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ యూసుఫ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ,గౌస్,సాజిద్, అబ్దుల్లా, అంతయ్య,యూసపుద్దీన్, ఖమ్రుద్దీన్, ఖాజా ఇమానుద్దీన్, అహ్మద్, శంషుద్దీన్, సాజిద్, బాబర్, మీరా తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లిలో సానుభూతి కార్యక్రమలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి)

మండలంలోని మెహర్ నగర్ గ్రామంలో కోట నరసింహ్మ మృతి చెందగా, గ్రామ సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ కేసారం పూజిత సంపత్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మయ్య రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే పట్టణ కేంద్రంలో 11వ వార్డులో మరణించిన తండ కిషన్ కుటుంబాన్ని టై అండ్ డై అధ్యక్షులు కర్నాటి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు కర్నాటి సుధారాణి పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే 4వ వార్డుల్లో మరణించిన పెద్దల బాబు కుటుంబానికి కళ్లెం ముత్యం రెడ్డి క్వింటాళ్ బియ్యం అందజేశారు.



# సూర్యాపేట పట్టణ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25 (ప్రజాజ్యోతి):ఆర్టిస్ట్ లు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని నాయకులు శనగాని రాంబాబుగౌడ్, సీనియర్ ఆర్టిస్ట్ లు ఖదీర్, మన్సూర్, వాసు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంజెడ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సూర్యాపేట పట్టణ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా గోవర్ధన్ ఆర్ట్స్, ఉపాధ్యక్షులుగా నవ్య ఆర్ట్, భాను ఆర్ట్స్, శేఖర్ ఆర్ట్స్, హమ్మద్ ఆర్ట్స్, ప్రధాన కార్యదర్శిగా భవాని ఆర్ట్స్ లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా ఉప్పి ఆర్ట్స్, నరేష్ ఆర్ట్స్, కోశాధికారిగా మనో ఆర్ట్స్ మధు, సంయుక్త కార్యదర్శిగా అనీష్ ఆర్ట్స్, కార్యవర్గ సభ్యులుగా జయకృష్ణ, రవి, హరి, ప్రసాద్, శ్రీను, నందు, నజీర్, బాలాజీ ఆర్ట్స్ ప్రమాణస్వీకారం చేశారు.ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు గోవర్ధన్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.సంఘ సభ్యులందరికీ త్వరలో బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.ఆపదలో ఉన్న ఆర్టిస్ట్ కుటుంబాలకు సంఘం తరఫున అండగా ఉంటామన్నారు.అంతకు ముందు ఇటీవల మరణించిన ఆర్టిస్ట్ లకు నివాళులర్పించారు.సత్యం ఆర్ట్స్, పవన్ ఆర్ట్స్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సాజిత్ ఖాన్, మద్ది శ్రీనివాస్, మధు, వాసు, రాజా, రాజు, చైతన్య, పవన్, బారిశెట్టి శ్రీను, చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవే లక్ష్యంగా శ్రీవాసవి సేవాసమితి సేవలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25 (ప్రజాజ్యోతి):సమాజ సేవే లక్ష్యంగా శ్రీవాసవి సేవా సమితి సేవలు అందిస్తుందని శ్రీవాసవి సేవాసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణా





ఫాన్సీ అండ్ అసోసియేషన్ భవన్ లో శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గత తొమ్మిది సంవత్సరాల క్రితం శ్రీవాసవి సేవా సమితిని స్థాపించి ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యంకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.తమ సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి రెండు సంవత్సరాల పాటు పలు కార్పొరేట్ హాస్పటల్లో రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐదుగురు పేద ఆర్యవైశ్యులకు మందులు అందజేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ గా ఈగ దయాకర్ గుప్త, గౌరవ సలహాదారులుగా గోపారపు రాజు, జిల్లా అధ్యక్షులుగా బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా దేవరశెట్టి నాగరాజు, కోశాధికారిగా సోమా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు,సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గరిణే సాయి కుమార్, సంతోష్ కుమార్ ల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బానూరు నాగేంద్రం,ప్రవీణ్,కళ్యాణ్, చల్లా ప్రకాష్,మారం గోవింద్, రాఘవేంద్ర,బిక్కుమల్ల ఉపేందర్,నూక వెంకటేశం గుప్త తదితరులు పాల్గొన్నారు.

# పైపు లైన్ మరమత్తులకు ఆర్థిక చేయూత

**నాంపల్లి, జనవరి,25(ప్రజా జ్యోతి):**

మండలంలోని దామెర గ్రామంలో మిషన్ భగీరథ నీటి పైపు లైన్ పగిలి నీటి కొరత ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం స్థానిక సర్పంచ్ దామెర శోభా సహదేవ్ ద్వారా తెలుసుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ స్పందించి పైపులైన్ మార్పిడి మేరకు తనవంతుగా 81,295 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ వంతు సహాయం అందిస్తానన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పెద్దలు, యువత పాల్గొన్నారు.



# రజకుడనే చిన్నచూతో శ్రీరాములపై దాడి

## దాడిని తీవ్రంగా ఖండించిన రజక సంగం నాయకులు

చింతపల్లి జనవరి 24 (ప్రజాజ్యోతి)మల్లారెడ్డిపల్లి గ్రామంలోని రజక కులానికి చెందిన సిరసనగండ్ల శ్రీరాములుపై జరిగిన దాడిని ఆ సంగం నాయకులు తీవ్రంగా ఖండించారు.గత నెల 31వ తేదీన సిరసనగండ్ల శ్రీరాములుపై అదే గ్రామానికి చెందిన బైకని రాములు దాడి చేయడం ద్వార తీవ్ర గాయాలు అయిన శ్రీరాములును ,కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు దవాఖానకు తరలించి చికిత్స అందించారు.20 రోజులుగా దవాఖానలో చికిత్స తీసుకుని ఇంటికి తిరిగొచ్చాడు.అయితే 2023లో బైకని రాములుకు సిరసనగండ్ల శ్రీరాములు లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.ఇచ్చిన అప్పును తిరిగి తరుచుగా అడిగినందుకు తనపై కోపం పెంచుకున్న రాములు కనీసం మానవత్వం లేకుండాల దాడి చేసి తీవ్రంగా కొట్టి గాయపర్చినట్లు తెలిపారు.దీంతో పోలీస్టేషన్ లో కూడా గత నెలలో రాములుపై కేసు నమోదైంది.దాడి జరిగిన విషయం తెలుసుకున్న జాతీయ రజక సంగం నాయకులు శ్రీరాములు నివాసానికి వచ్చి పరామర్శించారు.శ్రీరాములుకు న్యాయం జరగకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరిక.తమకు రావాల్సిన అప్పును తిరిగి చెల్లించమని అడిగినందుకు రజక బిడ్డ శ్రీరాములుపై అమానవీయంగా దాడి చేయడం దుర్మార్గమని అఖిలభారత రజక సంఘం జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈ దాడిని నిరసిస్తూ రజక సంఘాల నేతలు ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా మొగ్గ అనిల్ కుమార్ మాట్లాడుతూ.సమాజానికి సేవ చేసే రజక కులస్తులు అంటే కొంతమందికి ఎందుకు అంత అహంకారం అని ప్రశ్నించారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్మును తిరిగి అడిగితే, కనీసం మానవత్వం లేకుండా దాడికి పాల్పడటం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.రజక సంఘం రాష్ట్ర నాయకులు తేరేటిపల్లి శేఖర్ మాట్లాడుతూ.. రజక వృత్తిదారులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు.నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.శ్రీరాములు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బాధితుడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని



స్పష్టం చేశారు.కార్యక్రమం లో రజక సంఘం రాష్ట్ర నాయకులు తేరేటిపల్లి శేఖర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, బొడ్డు నరసింహ, రవికుమార్, యాదయ్య,హరి, సతీష్,జగన్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# జె. ప్రసన్న కుమారికి జాతీయ స్థాయి గౌరవం

### ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ -- బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు ప్రదానం




**గరిడేపల్లి,జనవరి 25(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డా.జె. ప్రసన్న కుమారి విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మకమైన ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ -- బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును పొందారు.ఈ అవార్డును యూనివర్సిటీ అందించడం విశేషం. అమెథిస్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ డా.జె.రామచంద్రన్ ఘనంగా నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని డా. ప్రసన్న కుమారి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి కేంద్రిత విద్యా విధానాలు, వినూత్న బోధనా పద్ధతులు,విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పాఠశాల పరిపాలనలో డా.ప్రసన్న కుమారి చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు.డా.జె. ప్రసన్న కుమారి సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ మోడల్ స్కూల్,గడ్డిపల్లి విద్యా ఫలితాల్లో గణనీయమైన పురోగతిని సాధించడంతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు,క్రమశిక్షణ మరియు సమాజంతో అనుసంధానంలో ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.ఉపాధ్యాయులకు నిరంతర ప్రోత్సాహం,విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం అందిస్తూ సంస్థ విలువలను బలోపేతం చేయడంలో ఆమె సేవలు అనన్యసాధారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు ద్వారా పాఠశాలకు మాత్రమే కాకుండా గడ్డిపల్లి ప్రాంతానికి గర్వకారణమైన గుర్తింపు లభించిందని వారు అన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా జనసేన పార్టీ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25 (ప్రజాజ్యోతి):**

జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వరికుప్పల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.జనసేన పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ సూర్యాపేట జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్రామ సర్పంచ్ లుగా జనసేన పార్టీ అభ్యర్థులు గెలిచారని అన్నారు.జనసేన పార్టీ నుండి 15 మంది లాయర్లు అందుబాటులో ఉంటారని, ఎవరు ఎన్ని కేసులు పెట్టిన భయపడాల్సిన అవసరం లేదన్నారు. సూర్యాపేట జమ్మిగడ్డలో జిల్లా జనసేన పార్టీ నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమైన విషయమని అన్నారు.వివిధ పార్టీల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సూర్యపేట పిఓసి రామగిరి శివసాయి, అనుమియా, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచ్ పోరమ్ అధ్యక్షుడిగా రామాంజి గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**గరిడేపల్లి,జనవరి 25(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆదివారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్ష సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశం లో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా గుండు రామాంజి గౌడ్?,ఉపాధ్యక్షునిగా కటికం వేణు ప్రధాన కార్యదర్శిగా బానోత్ అరుణ రమేష్,కోశాధికారిగా కుర్రి మహేష్ కార్యదర్శిగా కాచవరపు నరసింహరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు సర్పంచులు గుండు రామాంజి గౌడ్?కు శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఆయన నాయకత్వంలో మండలంలోని గ్రామాలు మరింత అభివృద్ధి దిశగా పయనిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు నూతన అధ్యక్షుడు గుండు రామాంజిగౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచుల సమస్యల పరిష్కారం,గ్రామాల సమగ్ర అభివృద్ధి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరేలా సమిష్టి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు,జడ్పిటిసిలు పైడిమర్రి రంగనాథ్,పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల్లూరు సందీప్, కటకం రమేష్,ఆరే కృష్ణారెడ్డి, పరమేష్,మండలంలోని కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో నూతన విద్యా శకం

**వచ్చే ఏడాది నుంచి 8, 9 తరగతులకు సొసైటీ ద్వారానే ప్రశ్నపత్రాల పంపిణీ**

**సాగర్ గురుకుల వార్షికోత్సవంలో సెక్రటరీ వెల్లడి**

**ప్రతిభావంతులకు అనుముల లక్ష్మమ్మ నగదు పురస్కారాలు**

**నాగార్జునసాగర్,జనవరి 25 ప్రజా జ్యోతి**

చారిత్రాత్మక నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల 38వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి.పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు,గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యదర్శి బి.సైదులు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు, అనంతరం గురుకుల విద్యాలయాల ప్రధాన కార్యదర్శి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక మార్పులను ఆయన ప్రసంగించారు పదో తరగతికి వచ్చేసరికి విద్యార్థుల్లో పెరిగే ఒత్తిడిని ముందే నియంత్రించేందుకు,వచ్చే విద్యా సంవత్సరం నుండి 8 మరియు 9వ తరగతుల విద్యార్థులకు కూడా అంతర్గత పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు, ఈ పరీక్షల ప్రశ్నపత్రాలను గురుకుల సొసైటీయే స్వయంగా రూపొందించి సరఫరా చేస్తుందని,దీనివల్ల విద్యార్థుల్లో






జాతీయస్థాయి పోటీతత్వం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు,అలాగే విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని,రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అవసరమైన 16 రకాల వస్తువులతో కూడిన సమగ్ర కిట్లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనరు,అలాగే అనుముల మహేష్ రెడ్డి,అఖిల దంపతులు తమ తల్లి అనుముల లక్ష్మమ్మ జ్ఞాపకార్థం అందిస్తున్న అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ను ప్రతిభావంతులకు అందజేస్తున్నామన్నారు అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద మధ్యతరగతి విద్యార్థులకు 40,000 వరకు నగదు పురస్కారాలను అందచేస్తున్నా మన్నారు,ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకూడదన్నదే తమ లక్ష్యమని సెక్రటరీ స్పష్టం చేశారు,గతంలో ఈ పాఠశాల కేవలం రాష్ట్ర స్థాయి ర్యాంకులకే పరిమితమై ఉండేది కానీ నేడు జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటుతోందని కొనియాడారు,ముఖ్యంగా క్రీడల్లో జాతీయ స్థాయికి వెళ్లే విద్యార్థుల సంఖ్య 3 నుండి 85 మందికి పెరగడం గర్వకారణమని పేర్కొన్నారు.విద్యా విభాగంలో కూడా పాఠశాల తన పాత వైభవాన్ని (10 నుండి 15 స్టేట్ ర్యాంకులు) తిరిగి సాధించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందిని, సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందించారు,విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ స్వప్న,పూర్వ విద్యార్థులు శివాజీ,శ్రవణ్ కుమార్,మాతృగిరి, నాగభూషణం,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

